క్లుప్తంగా

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి

ఏటూరునాగారం: నేటి సమాజంలో మొబైల్, కంప్యూటర్ నిత్యసాధనాలు అయ్యాయని, ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవా లని, కానీ జాగ్రత్తలు పాటించాలని ఎస్సై కృష్ణప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు ఎస్సై అవగాహన కల్పించారు. తరుచూ ఆన్‌లైన్ పేమెంట్ సేవలు వినియోగిస్తున్న సమయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. అంతేకాకుండా పరిచయం లేనివారితో సావాసం చేయవద్దన్నారు. అంతేకాకుండా విద్యార్థినులు మొబైల్స్‌కు వచ్చే మేసేజ్‌లు, ఇతర లింక్స్‌కు సమాధానం ఇవ్వరాదన్నారు. డీపీలను పెట్టుకోవద్దన్నారు. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే డయల్ 100, షీ టీమ్స్‌కు సమాచారం, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

మంగపేట: మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన ఎర్ర మణెమ్మ(52) గురువారం రాత్రి తన ఇంటి వద్ద ఉయ్యాలకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై గోదావరి రవికుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం రాత్రి ఇంట్లో జరిగిన గొడవతో మనస్తాపం చెందిన మణెమ్మ ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలి పారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

పిడుగు పడి పాడిగేదె మృతి

మహాముత్తారం: మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం శుక్రవారం తెల్లవారు జామున పడింది. వర్షంతో పాటు పిడుగుపడటంతో మండలంలోని ఆంజనేయపల్లికి చెందిన కొర్ర సత్యం రైతుకు చెందిన పాడిగేదె మృతి చెందింది. ప్రభుత్వం ఆర్థికసాయం అందజేసి ఆదుకోవాలని కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

మల్హర్: మండలంలోని తాడిచర్ల పీఏసీఎస్ కార్యాలయంలో శనివారం పీఏసీఎస్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సీఈఓ సంతోష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11:30 గంటలకు సొసైటీ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సీఆర్పీఎఫ్ జవాన్ల శ్రమదానం



కాటారం: స్వచ్ఛతా హీ సేవ (సత్యాగ్రహం నుంచి స్వచ్ఛతా కార్యక్రమం వైపు) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాటారంలో 58వ బెటాలియన్ సీఆర్పీఎఫ్ జవాన్లు శ్రమదానం చేపట్టారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్, ప్రభుత్వ జూని యర్ కళాశాల, ఐటీఐ, ప్రైమరీ పాఠశాల ఆవరణలోని చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు. విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ గూర్చి జవాన్లు ప్లకార్డులు ప్రదర్శించారు. పరిసరాల పరిశుభ్రత కోసం అందరు ఏకమై శ్రమదానం చేయాలని జవాన్లు సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ ఇన్స్‌పెక్టర్ రమణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, ప్రధానోపాధ్యాయులు మీస రాజమల్లయ్య, మోహన్‌సింగ్, సీఆర్పీఎఫ్ జవాన్ మనోహన్, జవాన్లు, సీఆర్పీఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల ధర్నా

భూపాలపల్లి అర్బన్: ఆశ వర్కర్లు చేపడుతున్న సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ కార్యకర్తలు ధర్నా చేపట్టి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, నాయకులు రమేష్, రాజయ్య, లక్ష్మి, రవికుమార్, రాజేందర్, కుమారి, సరిత, సునీత, వినోద, రామ, రజితలు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా శుక్రవారం గ్రామంలో స్థానిక జమా మసీద్ నుంచి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మసీద్ ప్రెసిడెంట్ అమీన్, షకీల్, బాబా, షఫీక్, అస్లం, రయాన్, సమీర్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి అర్బన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 5 నుంచి 10వ తరగతి విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారిణి సునిత ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ టీచర్ల భిక్షాటన



ఎస్ఎస్‌తాడ్వాయి: భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఎస్ఎస్ తాడ్వాయి : మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు శుక్రవారం భిక్షాటన చేస్తూ నిరసన చేశారు. మండల కేంద్రంలో జాతీయ రహదారిపై వాహనదారులను ఆపి కొంగుపట్టి భిక్షాటన చేశారు. బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు 19 రోజుల నుంచి సమ్మె చేస్తున్న వారి పక్షాన ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మక్క, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు చేస్తున్న సమ్మె శుక్రవారం 19వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి భిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. కాగా అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కోర్స నర్సింహామూర్తి సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి అవలంబిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు, ఆదివాసీ నాయకులు పూనెం సాయి, అంగన్‌వాడీ నాయకులు మీనాకుమారి, అరుణ కుమారి, ప్రేమ కుమారి సడాలు తదితరులు ఉన్నారు.



వెంకటాపురం(కె)లో..

‘పెసా’ గ్రామసభ వాయిదా



మాట్లాడుతున్న ప్రభాకర్

ఎస్ఎస్‌తాడ్వాయి : మేడారంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన పెసా గ్రామసభ వాయిదా పడినట్లు పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం మేడారంలోని సమ్మక్క భవన్‌లో సమ్మక్క సారలమ్మల పూజారుల సంఘానికి కొబ్బరి, బెల్లంషాపు కేటాయింపుపై ఆదివాసీల అభిప్రాయాల సేకరణ కోసం సర్పంచ్ శిడం బాబురావు అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. సభకు మెజారిటీ కోరం లేకపోవడంతో సభ వాయిదా వేసినట్లు ప్రభాకర్ తెలిపారు. మళ్లీ సభ జరిగే తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమానికి పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పూజారులు కాక సారయ్య, కాక కిరణ్, గోవిందరాజు, పగిడిద్దరాజుల పూజారులు, ఆదివాసీలు పాల్గొన్నారు.

పెసా కోఆర్డినేటర్‌కు సన్మానం

జిల్లా పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్‌ను ఆదివాసీ రైతులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం మేడారంలో జరిగిన పెసా గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఇటీవల మేడారంలోని ఆదివాసీ రైతులకు చెందిన భూములను ప్రభుత్వ భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయగా గ్రామసభ ఏర్పాటు చేసి హైకోర్టుకు అప్పీల్ చేయడంతో విజయం సాధించినందుకు ఈ సందర్భంగా ప్రభాకర్‌ను సర్పంచ్ శిడం బాబురావు, ఆదివాసీ రైతులు, పూజారులు, తదితరులు శాలువాతో సత్కరించారు.

బీఆర్ఎస్ నాయకుల కోసమే ‘గృహలక్ష్మి’



సమావేశంలో మాట్లాడుతున్న రఘు

ఏటూరునాగారం: బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని కేవలం బీఆర్ఎస్ నాయకుల కోసమే అమలు చేస్తున్నట్లు ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమ పథకాల్లో అధికారుల అక్రమాలు జరుగుతున్నాయని, అర్హులైన వారికి కాకుండా అర్హత లేని వారికి, అధికార నాయకులకు జిల్లా ఉన్నతాధికారిణి అప్పగించారన్నారు. వీళ్లు ప్రజాసేవకులా లేక అధికార పార్టీ బానిసలా అని ప్రశ్నించారు. అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై సంక్షేమ పథకాలను పార్టీ పథకాలుగా మార్చిన కలెక్టర్, కార్యదర్శులు, ఎంపీడీఓ అధికా రులు అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఖలీల్, లాలయ్య, బాలరాజు, నర్సింహారావు, పోషయ్య, చిన్నఎల్లయ్య, రియాజ్, సులేమాన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



ములుగు రూరల్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు



కన్నాయిగూడెం :తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆశ కార్యకర్తలు



వెంకటాపురం(కె): తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

వెంకటాపురం(కె) : ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కట్ల నర్సింహచారి అన్నారు. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో ఆశ వర్కర్లు చేస్తున్న సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తాహసీల్దార్ నల్లెట్ల సృజన్ కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వాయిలాల పోశాలు, పూర్ణ, రాధ, దేవమ్మ, సుహాసిని తదితరులు ఉన్నారు.

ములుగు రూరల్: ఆశ కార్యకర్తల సమస్యలపై కేబినెట్‌లో చర్చించి పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గుండబోయిన రవిగౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ కోసం నిరంతరం పని చేస్తున్న ఆశ కార్యకర్తలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఆశ కార్యకర్తలకు ఏఎన్ఎం పోస్టుల్లో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చి ఐదేళ్లు గడుస్తున్నా అమలు చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో చుంచు మంజుల, రత్నం నీలాదేవి, రమాదేవి, కవిత, సుధారాణి, రజిత, మమత, శ్రావణి, సమ్మక్క, ఈశ్వరి, సరిత, అరుణ, యశోద, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ‘ఆశ’ల సమ్మె

కన్నాయిగూడెం: మండలంలోని ఆశ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. శుక్రవారం స్థానిక తహసీల్దార్ ఎండీ.సలీంకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఆర్కా పాపా, రజిత, సరిత, లక్ష్మీ, నాగమణి, తులసి, కోమల, స్వప్న, సబిత, రాజేశ్వరి, జయలక్ష్మీ, సారక్క, రమాదేవి పాల్గొన్నారు

పోయిన రశీదు పుస్తకం అప్పగించాలి

ఏటూరునాగారం: స్థానిక విద్యుత్‌శాఖ రెవెన్యూ ఆఫీస్‌లో శాశ్వత రశీదు పుస్తకం 987 నంబర్ గల బుక్ పోయిందని ఆ బుక్ ఎవరికైనా దొరికితే స్థానిక విద్యుత్‌శాఖ సబ్‌స్టేషన్ వద్ద ఏఈ ఆఫీస్‌లో అప్పగించాలని ఏఏఓ శీనయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రశీదు నంబర్ 493001 నుంచి 493500ల వరకు గల ఒరిజినల్, నకల్ రశీదులు రద్దు చేయడం జరిగింది. విద్యుత్ శాశ్వత రశీదు పుస్తకం ఎవరికి పనిచేయదని, దీనిపై విద్యుత్‌శాఖ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ పుస్తకాన్ని దొంగిలించిన వారు చట్టరీత్య శిక్షార్హులవుతారని పేర్కొన్నారు.

భారీ వర్షానికి నేలకూలిన చెట్టు



రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు

వెంకటాపురం(కె): మండలంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. స్థానిక మసీదు సెంటర్‌లోని భారీ చింతచెట్టు రోడ్డుకు అడ్డంగా విద్యుత్ వైర్లపై పడి నేలకూలింది. దీంతో మండల కేంద్రంలో గురువారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. శుక్రవారం ఉదయం విద్యుత్ శాఖ అధికారులు చెట్టును తొలగించి విద్యుత్ లైన్లను పునరుద్ధరించారు.

నియంతృత్వ పాలనను అంతమొందించాలి



ప్రచారం చేస్తున్న సర్పంచ్ అహ్మద్‌పాషా

ములుగు రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలనను అంతమొందించాలని కాశిందేవిపేట సర్పంచ్ అహ్మద్‌పాషా అన్నారు. శుక్రవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కన్నాయిగూడెం, దేవనగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని రకాల పథకాలు అమలు చేస్తామన్నారు. కన్నాయిగూడెం సర్పంచ్ సదానందం, దండు అశోక్, కొండం రవిందర్, రణదీర్, మల్లయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన జెడ్పీటీసీ



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన జెడ్పీటీసీ పుష్పలత

వాజేడు: స్థానిక జెడ్పీటీసీ తల్లడి పుష్పలత హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. గతంలో బీఆర్ఎస్ నుంచి గెలిచి జెడ్పీటీసీగా ఉన్నారు. తెల్లం వెంకట్రావుతో కలిసి ఆమె పొంగులేటి వర్గంలో ఆ మధ్య చేరారు. కాగా తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్‌లో చేరినప్పటికీ ఆమె అలానే ఉండిపోయారు. శుక్రవారం వెంకట్రావు జెడ్పీటీసీని వెంట తీసుకుని హైదరాబాద్‌కు వెళ్లగా మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా గులాబీ కండువాను కప్పించి పార్టీలో చేర్పించారు.

ప్రభుత్వ పథకాల్లో అర్హులకు అన్యాయం



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్, ప్రజాసంఘాల నాయకులు

ములుగు : దళిత బంధు, గృహలక్ష్మి పథకాల అమల్లో అర్హులకు అన్యాయం జరిగిందని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ అన్నారు. శుక్రవారం ప్రజా సంఘాలు, దళిత సంఘాల మద్దతుతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా అధికార యంత్రానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రవిచందర్ మాట్లాడుతూ అధికారులు ప్రజాసేవకులా..అధికార పార్టీ బానిసలా అని ప్రశ్నించారు. అధికార నేతలతో కుమ్మక్కై సంక్షేమ పథకాలను కలెక్టర్ పార్టీ పథకాలుగా మార్చారని ఆరోపించారు. హుటాహుటిన ములుగుకు వచ్చి దళితబంధు, గృహలక్ష్మి పథకాలను ప్రారంభించాల్సి వచ్చిందని అన్నారు. ప్రస్తుత జాబితాను తొలగించి వెంటనే అర్హులైన వారితో నూతన జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. లేని పక్షంలో పోరాటాలను కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, ఎల్లావుల అశోక్, ప్రజా సంఘాల నాయకులు ముంజాల భిక్షపతిగౌడ్, దళిత సంఘం నాయకులు జన్ను రవి, నద్దునూరి రమేష్, బోడ రఘు, ముఖేష్, రఘు, కోగిల రాంబాబు, ఓరుగంటి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కూలిన పెంకుటిల్లు

- వృద్ధురాలికి స్వల్పగాయాలు



కూలిన పెంకుటిల్లు

కన్నాయిగూడెం: మండలంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి ముప్పనపల్లి గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలి పెంకుటిల్లు కూలి నేలమట్టమైంది. అర్ధరాత్రి ఈదురు గాలులతో వర్షం రావడంతో ఇంట్లో నిద్రిస్తున్న అచ్చె నర్సమ్మకు చెందిన పెంకుటిల్లు ఒక్కసారిగా కూలింది. నిద్రలో ఉన్న నర్సమ్మ మెలకువ వచ్చేసరికి ఇల్లు కూలి మీద పడిందని, అరుపులతో కేకలు పెట్టగా చుట్టుపక్కల వారు గమనించి ఆదుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వృద్ధురాలిని ఆదుకోవాలని నీడ కల్పించాలని వేడుకుంటుంది.

‘నల్లెల’కు ఘన నివాళి

ములుగు: దివంగత నేత మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి తొలి జయంతి వేడుకలను శుక్రవారం జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై చర్చ

వెంకటాపురం(కె): మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధిహామి పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని 18 పంచాయతీల్లో సెప్టెంబర్ 21 నుంచి మార్చి 23 వరకు జరిగిన ఉపాధిహామీ పనులపై చర్చించారు. పంచాయతీల్లో హరితహారం మొక్కలు నాటే కార్యక్రమంలో టార్గెట్ ఇచ్చిన మొక్కల కంటే తక్కువ మొక్కలు నాటారని, ఇంకుడు గుంతల పనులు పూర్తిస్థాయిలో జరగలేదని సామాజిక తనిఖీ బృందం ప్రజా వేదికలో చర్చించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ నాగపద్మజ, ఎంపీడీఓ అద్దూరి బాబు, ఏపీఓ భవాని, ఉపాధి హామీ సిబ్బంది , పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలి



పస్రాలో బైక్ ర్యాలీ నిర్వహించిన సీపీఎం నాయకులు

ములుగు రూరల్: పేదలు తమ హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సీపీఎం పార్టీ రాజ్యసభ సభ్యుడు శివదాసన్ అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండలం పస్రా కుమ్మరి కొమురయ్య స్తూపం నుంచి పీఎస్ఆర్ గార్డెన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి ఆయన మద్దతు ప్రకటించారు. ఇళ్లు మా హక్కు అనే నినాదంతో పేద ప్రజలు ఉద్యమాలు చేయాలని అన్నారు. పేదలు ప్రభుత్వ భూ మిలో వేసుకున్న గుడిసెలకు పట్టాలు అందించి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఎర్ర జెండా నాయకత్వంలో ప్రజలందరూ తమ హక్కులను సాధించుకునేందుకు సిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, బీరెడ్డి సాంబశివ, తీగల ఆదిరెడ్డి, చిట్టిబాబు, రాజేష్, ఎండి.దావూద్, మల్లారెడ్డి, పోశాలు, రమేష్, ఉపేంద్రాచారి, ఐలయ్య, మురళి, రజిత, కవిత, రాజేశ్వరి, శారద, జ్యోతి, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ



వెంకటాపురం(కె) : దోమల మందు పిచికారీ చేస్తున్న వైద్య సిబ్బంది

కన్నాయిగూడెం: మండలంలోని గుర్రేవులలో స్థానిక ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దోమల మందు పిచికారీ చేశారు. స్థానిక వైద్యుడు అభినవ్ ఆధ్వర్యంలో వైద్య బృందం ఇంటింటికీ దోమల నివారణగా పిచికారీ చేశారు. ఈ సందర్భంగా అభినవ్ మాట్లాడుతూ.. ప్రజలు దోమల నివరణ చర్యలపై అవగాహనతో ఉండాలన్నారు. దోమలతో వివిధ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని కర్ర వాని గూంపు గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రెండో విడత దోమల మందు స్ప్రెయింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సమ్మయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్క ఇంటిలో దోమలమందు స్ప్రెయింగ్ చేయించుకోవాలని సూచించారు. ప్రజలు జ్వ రాల బారిన పడకుండా ఉంటారన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాఘవులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

వెంకటాపురం(కె): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నూగూరు, మొర్రవానిగూడెం, రంగరాజాపురం గ్రా మాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి వారి నుంచి రక్త నమూనాలను సేకరించి మందులను పంపిణీ చేశా రు. అనంతరం గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైద్యసిబ్బంది పాల్గొన్నారు.